క్లుప్తంగా

ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేవు

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగరంలోని సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేవని వీఎంసీ కమిషనర్, సెంట్రల్ ఈఆర్వో(ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్స్ ఆఫీసర్) స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని బారిస్టర్ స్ట్రీట్, సూర్యారావుపేటలో ఉన్న దుర్గా రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో గురువారం ఆయన ఓటర్ల జాబితా ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఈ నెల 7న జరిగిన పొలిటికల్ పార్టీ సమావేశంలో సర్వే సరిగా జరగడం లేదని టీడీపీ ప్రతినిధులు ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై ప్రత్యేక బృందాలతో క్షేత్రస్థాయి పరిశీలన, డోర్ టు డోర్ సర్వే నిర్వహించామన్నారు. ఈ నెల 9న ప్రత్యేక బృందాలు అందించిన నివేదిక ఆధారంగా గురువారం బూత్ లెవెల్ ఆఫీసర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లు, పొలిటికల్ పార్టీ ప్రతినిధుల సమక్షంలో పరిశీలించి స్థానిక ఓటర్లతో మాట్లాడామన్నారు. తనకు సమర్పించిన నివేదిక సరైనదేనని ఈ సందర్భంగా ఆయన తేల్చిచెప్పారు. ఏఈఆర్వో రామ్మోహన్‌రావు, టీడీపీ నాయకుడు నవనీతం సాంబశివరావు, టీమ్ స్పెషల్ ఆఫీసర్ ఇక్బాల్ హుస్సేన్, టీడీపీ ప్రతినిధులు గాజుల రవి, గడ్డం రాజు, బీఎల్వోలు, వార్డ్ ప్లానింగ్ సెక్రటరీ, సూపర్‌వైజర్ పాల్గొన్నారు

26 నుంచి నటరాజస్వామి ఆరుద్రోత్సవాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలోని నటరాజస్వామి వారి ఆలయంలో 26వ తేదీ నుంచి మూడు రోజుల పాటు స్వామి వారి ఆరుద్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కె.ఎస్.రామారావు పేర్కొన్నారు. 26వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీశివకామ సుందరీ సమేత నటరాజస్వామి వారి ఉత్సవ మూర్తులకు మంగళ స్నానాలు, వధూవరులుగా అలంకరణ జరుగుతుందన్నారు. సాయంత్రం అంకురార్పణ, మంటపారాధన, అగ్నిప్రతిష్టాపన, ధ్వజారోహణ, బలిహరణ వంటి వైదిక కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. 27వ తేదీ ఉదయం 8 నుంచి 11 గంటల వరకు మూలమంత్ర హవనం, బలిహరణ, ఔపాసన, మండప పూజలు, సాయంత్రం పూజా కార్యక్రమాలను జరుగుతాయన్నారు. రాత్రి 8 నుంచి 10.30 గంటల వరకు స్వామి వారి దివ్య లీలా కల్యాణోత్సవం, లింగోద్భవ కాలంలో ఆరుద్రోత్సవం, 28వ తేదీ ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి, ధ్వజారోహణం, సాయంత్రం 4.30 గంటలకు ఉత్సవ మూర్తులకు నగరోత్సవ సేవతో ఉత్సవాలు ముగుస్తాయని చెప్పారు.

రేపు సహస్ర అవిసి కుసుమార్చన

మధురానగర్(విజయవాడసెంట్రల్): ధనుర్మాసోత్సవాల్లో భాగంగా వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని ఏలూరు రోడ్డులోని శ్రీ శివ జ్ఞానపీఠంలో ఉత్తర ద్వార దర్శనం సహస్ర అవిసి కుసుమార్చన శనివారం నిర్వహించనున్నట్లు పీఠాధిపతి శివాచార్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 6 గంటలకు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం ప్రత్యేక పూజలు విశేషంగా అవిసి పుష్పాలతో అర్చనలు జరుగుతాయన్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.


ఘనంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 113వ వ్యవస్థాపక దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ హృదయ్ భవన్‌లో నిత్యావసరాలు, పండ్లు పంపిణీ చేశారు. బ్యాంక్ కస్టమర్లకు ష్రైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. నగరంలోని బ్యాంక్ శాఖల్లో పని చేస్తున్న సిబ్బంది సాయిబాబా సత్సంగ్ సేవా సమితి ద్వారా దుస్తులు పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాల్లో బ్యాంక్ డెప్యూటీ రీజినల్ హెడ్ ఎస్‌కే గోలాని, బ్యాంక్ చీఫ్ మేనేజర్ జీవీ రవీంద్ర, ఉమేంద్రసింగ్, సీనియర్ మేనేజర్ జ్ఞాన సంబంధన్, పరేష్‌మిశ్రా, పుష్పలత, సిబ్బంది పాల్గొన్నారు.

వేద సంరక్షకు శృంగేరీ పీఠం కృషి

విజయవాడ కల్చరల్: వేద సంరక్షకు శృంగేరీ పీఠం కృషి చేస్తోందని ఆధ్యాత్మిక వేత్త మల్లాది వేంకట రామనాథశర్మ అన్నారు. భారతీ తీర్థ మహాస్వామి సన్యాశ్రమ స్వీకారం స్వర్ణోత్సవం సందర్భంగా శివరామకృష్ణ క్షేత్రంలో 10 రోజుల పాటు నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలు రెండవరోజుకు చేరుకున్నాయి. గురువారం నాటి కార్యక్రమంలో రామనాథశర్మ భారతీ తీర్థ మహాస్వామి వైభవం అంశంగా ప్రసంగించారు. ఆదిశంకరులు స్థాపించిన పీఠాల్లో శృంగేరీ పీఠం ప్రధానమైనదన్నారు. పీఠాన్ని అధిరోహించిన వారందరూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలు, వేద సంస్కృతి ధర్మరక్షణ కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ధర్మాధికారి హనుమత్‌ప్రసాద్ పాల్గొన్నారు.

సీపీ రాణా జన్మదిన వేడుకలు



విజయవాడస్పోర్ట్స్: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టి.కె.రాణా జన్మదిన వేడుకలు విజయవాడలోని కమిషనరేట్ కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగాయి. డీసీపీలు మోకా సత్తిబాబు, విశాల్‌గున్ని, వి.అజిత, ఉదయరాణి, ఏడీసీపీలు లక్ష్మీపతి, కె.శ్రీనివాసరావు, ఏసీపీలు, సీఐలు కార్యక్రమంలో పాల్గొని సీపీ రాణాకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రగతి రథసారథి సీఎం జగన్

- ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ
- సెంట్రల్ నియోజకవర్గంలో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు



బీఆర్టీఎస్ రోడ్డులో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాసరావు

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): రాష్ట్రంలో దళారీ వ్యవస్థకు తావులేకుండా స్వచ్ఛమైన పాలన అందిస్తున్న ప్రగతి రథసారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఏపీ ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. సీఎం జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సత్యనారాయణపురం సీతన్నపేట బీఆర్టీఎస్ రోడ్డు నుంచి కండ్రిక వరకు సాగిన ర్యాలీలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా భారీ కేక్ కట్ చేసి సీఎంకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ''హ్యాపీ బర్త్ డే సీఎం సార్'' అంటూ అభిమానులు చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలతో రాష్ట్ర వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణం వచ్చిందన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులతో కలిసి సంబరాల్లో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. అధికారం చేపట్టిన అనతికాలంలోనే టంగుటూరి ప్రకాశం పంతులు, నీలం సంజీవరెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి వంటి గొప్ప గొప్ప ముఖ్యమంత్రుల సరసన సీఎం జగన్ చేరారని వ్యాఖ్యానించారు. సీఎం జగన్ నాలుగున్నరేళ్ల కాలంలో 99 శాతం హామీలు అమలు చేసి ఎన్నికల మేనిఫెస్టోకు సరికొత్త నిర్వచనం ఇచ్చారని కితాబిచ్చారు. గత నాలుగున్నరేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రాష్ట్ర ప్రజలకు అక్షరాల రూ. 4.71 లక్షల కోట్లు మేలు చేకూర్చారని గుర్తు చేశారు.

అట్టర్ ఫ్లాప్ కలయిక..

చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కలయిక అట్టర్ ఫ్లాప్ అని ఎమ్మెల్యే మల్లాది విష్ణు విమర్శించారు. 2014–19 మధ్య వీరి పాలనలో ఏ ఒక్క వర్గానికి మేలు చేకూరలేదని ఆరోపించారు. పైగా అధికారం కోసం తిరిగి మా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తామని చెప్పుకునేందుకు టీడీపీ నేతలు సిగ్గుపడాలన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు, పవన్‌లకు డిపాజిట్లు కూడా రావని.. రాష్ట్రానికి వైఎస్ జగన్ మరోసారి సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

మా లక్ష్యం 175/175: వెలంపల్లి శ్రీనివాస్..

ప్రతీ కుటుంబం ఏదో ఒక ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధి పొందేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజల చల్లని దీవెనలతో 175 స్థానాల్లో వైఎస్సార్ సీపీ విజయదుందుభి మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నగర డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, నగర మహిళ అధ్యక్షురాలు పిల్లి కృష్ణవేణి, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు శర్వాణీమూర్తి, బాలి గోవింద్, కొంగితల లక్ష్మీపతి, ఎండి షాహినా సుల్తానా, ఇసరపు దేవి, కొండాయిగుంట మల్లీశ్వరి, యరగొర్ల తిరుపతమ్మ, అలంపూర్ విజయలక్ష్మి, ఉమ్మడి రమాదేవి, మోదుగుల తిరుపతమ్మ, పెనుమత్స శిరీష, ఉద్ధంటి సునీత, అనిత, జానారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఠాగూర్ గ్రంథాలయంలో..



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాసరావు



ఠాగూర్ గ్రంథాలయంలో కేక్ కట్ చేస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ పూర్ణమ్మ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు బందరు రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ఘనంగా జరిగాయి. గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ టి.జమల పూర్ణమ్మ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు. బందరు రోడ్డులోని నిర్మల హృదయ్ భవన్‌లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్ సీపీ నగర ప్రధాన కార్యదర్శి బెజ్జం రవికుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనాథలకు అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్‌మీరా, ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి గుడిసె శ్యామ్, బెనర్జీ, సువర్ణరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

32వ డివిజన్‌లో..

32వ డివిజన్ అయోధ్యనగర్ ఆరోగ్య కేంద్రం వద్ద సీఎం జగన్ జన్మదినం సందర్భంగా కో–ఆప్షన్ సభ్యురాలు గుండే సుభాషిణి, సుందర్‌పాల్ ఆధ్వర్యాన మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు సుభాషిణి, సుందర్‌పాల్, నగరపాలక సంస్థ అధికారులు, పార్టీ నాయకులుతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, పేరం త్రివేణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో..

వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లాతో కలిసి భారీ కేక్ కట్ చేశారు. వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జోనల్ ఇంఛార్జి ఎన్.రాజారెడ్డి, నగర అధ్యక్షుడు విశ్వనాథ రవి తదితరులు పాల్గొన్నారు

చీరలు పంపిణీ..

ముత్యాలంపాడులోని హెల్పింగ్ టు గెదర్ 2009 గ్రూప్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో సీఎం జగన్ జన్మదినం పురస్కరించుకుని మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి తోట శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బల్లం కిషోర్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

29వ డివిజన్‌లో..

29వ డివిజన్ మధురానగర్‌లో కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి కేక్ కట్ చేసి మిఠాయిలు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకుడు కంభం కొండలరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

30వ డివిజన్‌లో..

30వ డివిజన్‌లో సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో భాగంగా కార్పొరేటర్ బీ జానారెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు దుర్గారావు, నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలంపాడులో..

ముత్యాలంపాడులో గొట్టుముక్కల వెంకటేశ్వరరాజు కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అమ్ముల వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

కండ్రికలో..

పాయకాపురం(విజయవాడరూరల్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం నిర్వహించిన బైక్ ర్యాలీ కండ్రికలో ముగిసింది. అక్కడ మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన పిమ్మట నగర డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, స్థానిక కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మతో కలిసి ఎమ్మెల్యే మల్లాది విష్ణు కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి రాష్ట్ర ప్రజలు మళ్లీ జగనన్నకే పట్టం కట్టనున్నారని, వై నాట్ 175 నెరవేరబోతోందని పేర్కొన్నారు.

జగనన్నతోనే బంగారు భవితవ్యం



సీఎం జగన్ చిత్రాన్ని డీసీఎంఎస్ చైర్‌పర్సన్ స్నిగ్ధకు అందజేస్తున్న విద్యార్థి

కంకిపాడు: జగనన్నతోనే రాష్ట్ర బంగారు భవితవ్యం ముడిపడి ఉందని డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ అన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు మండలాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 20 వేల మంది విద్యార్థులకు, 1800 మంది వలంటీర్లు, ఉపాధ్యాయులకు రక్ష ఫౌండేషన్ ద్వారా స్వీట్లు పంపిణీ చేశారు. పెనమలూరు జెడ్పీ పాఠశాల విద్యార్థి నవీన్ నవరత్నాల పోస్టర్‌లో జగన్ ఉండేలా డ్రాయింగ్ గీసి డీసీఎంఎస్ చైర్‌పర్సన్‌కు అందించాడు.

మదర్‌థెరిస్సా ఆటో స్టాండు వద్ద..

కండ్రిక జంక్షన్‌లో మదర్‌థెరిస్సా ఆటో స్టాండు వద్ద సీఎం వైఎస్ జగన్ జన్మదినోత్సవం సందర్భంగా 30వ డివిజన్ కార్పొరేటర్ జానారెడ్డితో కలిసి ఎమ్మెల్యే విష్ణు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జానారెడ్డి 54 మంది ఆటో కార్మికులకు యూనిఫాంలను అందజేశారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్లు బాలి గోవింద్, లక్ష్మీపతి, మోదుగుల తిరుపతమ్మ, నాయకులు యరగొర్ల శ్రీరాములు, షేక్ ఇస్మాయిల్, మేడా రమేష్, అలంపూరు విజయ్, రామిరెడ్డి, మోదుగుల గణేష్, యేసు, ఉమ్మడి వెంకట్రావ్, శివ తదితరులు పాల్గొన్నారు.

కేడీసీసీబీలో..

కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయంలో జరిగిన సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో బ్యాంకు చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఎన్. రంగబాబు, డెప్యూటీ మేనేజర్ కె.శ్రీనివాసులు, సేల్స్ ఆఫీసర్ బుచ్చయ్యచౌదరి, చీఫ్ మేనేజర్ రాంబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ముత్యాలంపాడులో చీరలు పంపిణీ చేస్తున్న తోట శ్రీనివాస్



కేడీసీసీబీలో కేక్ కట్ చేస్తున్న బ్యాంకు చైర్‌పర్సన్ పద్మావతి



వైఎస్సార్ పార్క్‌లో కేక్ కట్ చేస్తున్న తోట శ్రీనివాస్, యోనా రాజు



ఎంకే బేగ్ స్కూల్‌లో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ షాహినా, ఉపాధ్యాయులు

వైఎస్సార్ పార్క్‌లో...

పోలీసు కంట్రోల్ రూం వద్ద గల వైఎస్సార్ పార్క్‌లో సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు జరిగాయి. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి తోట శ్రీనివాసరావు భారీ కేక్‌ను కట్ చేశారు. వేడుకల్లో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు నత్తా యోనారాజు, 61వ డివిజన్ అధ్యక్షుడు బల్లం కిషోర్, నాయకులు ఎండి రహీం, నక్క సుబ్బారెడ్డి, కైకాల శరన్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

57వ డివిజన్‌లో..

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): 57వ డివిజన్ న్యూఆర్ఆర్‌పేటలో సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో భాగంగా కార్పొరేటర్ ఇసరపు దేవి కేకు కట్ చేశారు. నాయకులు ఇసరపు రాజు, ఆదినారాయణ, శ్రీనివాసరెడ్డి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

58వ డివిజన్‌లో..

డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ ఆధ్వర్యంలో సీఎం పుట్టినరోజు వేడుకల్లో భాగంగా డివిజన్‌లోని పలు చోట్ల కేకులు కట్ చేసి నిరుపేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, వరలక్ష్మీ, శోభనాలు, శర్మ తదితరులు పాల్గొన్నారు.

59వ డివిజన్‌లో..

సింగ్‌నగర్ డాబాకొట్లు సెంటర్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఎంకే బేగ్ మున్సిపల్ హైస్కూల్‌లో సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, కార్పొరేటర్ ఎండీ షాహీనాసుల్తానా, వక్ఫ్‌బోర్డు డైరక్టర్ షేక్ ఖాజా పాల్గొని కేక్ కట్ చేశారు. ఎంకే బేగ్ స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వరరావు, ఇమామ్‌భాషా, వైఎస్సార్ సీపీ నాయకులు నందెపు సురేష్, ఎండీ హఫీజుల్లా, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

మధురానగర్(విజయవాడసెంట్రల్): అభివృద్ధి సంక్షేమంను రెండు కళ్లుగా చేసుకుని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలన సాగిస్తున్నారని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 31వ డివిజన్ ముత్యాలంపాడులో కార్పొరేటర్ పెనుమత్స శిరీష ఆధ్వర్యాన సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు పెనుమత్స సత్యం, పిల్లి కృష్ణవేణి, వెంకటేశ్వరరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

సీతారామపురంలో..

లబ్బీపేట(విజయవాడతూర్పు): సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు 24వ డివిజన్ కార్పొరేటర్ కుక్కల అనిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీతారామపురంలోని కడియాలవారి వీధిలో నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. మోహనరావు, బెల్లపు వెంకట్రావు, మత్తే బాబు, నాగభూషణం, బుద్దా కుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు



గవర్నర్‌పేట సీవీఆర్ మున్సిపల్ స్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని అక్షరాస్యతలో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలపడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. గవర్నర్‌పేటలోని సీవీఆర్ మున్సిపల్ స్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఎమ్మెల్యే మల్లాది విష్ణు డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజతో కలిసి విద్యార్థులకు ట్యాబ్‌లను అందించారు. ఈ సందర్భంగా ''థ్యాంక్యూ జగన్ మామయ్య'' అంటూ చిన్నారులు నినాదాలు చేశారు. ఎమ్మెల్యే విష్ణు మాట్లాడుతూ చదువుతోనే పేదరికాన్ని నిర్మూలించగలమని బలంగా నమ్మే వ్యక్తి సీఎం జగన్ అని పేర్కొన్నారు. నూతన విద్యా విధానం కోసం రూ. 71 వేల కోట్లు ఖర్చు చేయడం దేశంలోనే ప్రప్రథమన్నారు. బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌ను కొనాలంటే బహిరంగ మార్కెట్‌లో రూ. 33 వేలు ఖర్చవుతుందని.. కానీ పేద విద్యార్థులకు జగనన్న ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని చెప్పారు. సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో 8వ తరగతి చదువుతున్న 1,569 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు మంజూరు చేసిందని తెలిపారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు మరింత సులువుగా అర్థమయ్యేలా ఈ ట్యాబ్‌లు దోహదపడతాయని మల్లాది విష్ణు పేర్కొన్నారు. అలాగే సీవీఆర్ స్కూల్‌లో నాడు–నేడు ద్వారా రూ. 68.54 లక్షల నిధులు ఖర్చు చేసినట్లు వివరించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సదరన్ ఇండియా సైన్స్ ఫేర్–2024 బ్రోచర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఈఓ సీవీ రేణుక, జోనల్ కమిషనర్ మాల్యాద్రి, పాఠశాల హెచ్ఎం సుబ్రహ్మణ్యం, డివిజన్ నాయకులు ఆత్మకూరు సుబ్బారావు, ఒగ్గు విక్కీ, వెన్నం రత్నారావు, చల్లా సుధాకర్, యర్రంశెట్టి అంజిబాబు, పసుమర్తి రాజేష్, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎం పూర్వ విద్యార్థుల సమ్మేళన స్వర్ణోత్సవం

పటమట(విజయవాడతూర్పు): పటమటలోని ఎన్ఎస్ఎం స్కూల్ స్వర్ణోత్సవ సంబరాల్లో భాగంగా గురువారం పూర్వవిద్యార్థుల సమ్మేళన స్వర్ణోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల మొదటి ప్రిన్సిపాల్ మాథ్యూ హాజరయ్యారు. పాఠశాల మొదటి విద్యార్థి ఎన్.జగదీష్(1974) బ్యాచ్ మాట్లాడుతూ పాఠశాల స్థాపించినప్పుడు తానే మొదటి విద్యార్థి కావటం అదృష్టంగా భావిస్తున్నానని, తాను చదివిన పాఠశాలకు 50 ఏళ్ల తర్వాత రావటం, తనతో పాటు చదువుకున్న వారిని కలుసుకోవటం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల సుపీరియర్ జనరల్ జాన్ కలార్కల్, అసిస్టెంట్ జనరల్ ప్రతాపరెడ్డి, కరస్పాండెంట్ మౌంట్‌ఫోర్ట్, ప్రిన్సిపాల్ రాయప్పరెడ్డి, పూర్వ ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరిన ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం దాసాంజనేయస్వామివారి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు గురువారం మూడో రోజుకు చేరుకున్నాయి. వేదపండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వాహణాధికారి నాగినేని భవాని పర్యవేక్షించారు.

శుక్రవారం ఉదయం 11.30 గంటలకు ధ్వజస్తంభం ప్రతిష్ఠ జరుగనున్నది. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ప్రతిష్ఠ ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఈఓ భవాని కోరారు.

పోలింగ్ శాతం పెంచడమే లక్ష్యం



ర్యాలీలో కలెక్టర్ ఢిల్లీరావు, జేసీ సంపత్‌కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వచ్చే ఎన్నికల్లో ఎన్టీఆర్ జిల్లాలో కనీసం 85 శాతం పోలింగ్ నమోదు లక్ష్యంగా ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. విజయవాడ, డీఆర్ఎం బంగ్లా సమీపంలోని టీటీడీ కల్యాణ మండపం రోడ్డు వద్ద గురువారం విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కలెక్టర్ ఢిల్లీరావు నేతృత్వంలో సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కింద ఓటరు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, వాకర్స్ తదితరులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) 2011లో స్వీప్‌ను ప్రారంభించిందన్నారు. స్వీప్ చేపట్టిన అవగాహన కార్యక్రమాల ఫలితంగా ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఈ నేపథ్యంలోనే ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు వివరించారు. 2019లో జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో సగటు పోలింగ్ శాతం 85 నమోదైందన్నారు. విజయవాడ పరిధిలోని మూడు నియోజకవర్గాల్లో 66 శాతం మాత్రమే నమోదైందని, నగరంలోనూ పోలింగ్ శాతం 85 శాతానికి చేర్చేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటు నమోదు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఓటు మార్పు, ఈవీఎంతో ఓటు హక్కు వినియోగించుకోవడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విజయవాడ అడిషనల్ కమిషనర్ కేవీ సత్యవతి, కలెక్టరేట్, వీఎంసీ అధికారులు, సిబ్బంది, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

■ ఆహ్లాదాన్ని అందించేలా పార్క్‌ల సుందరీకరణ

పాయకాపురం(విజయవాడరూరల్): ప్రజలకు ఆరోగ్యంతో పాటు ఆహ్లాదం అందించేలా నియోజకవర్గంలోని పార్క్‌లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. 63వ డివిజన్ సుందరయ్య నగర్లో రూ.80 లక్షలతో అభివృద్ధి చేసిన పార్క్‌ను స్థానిక కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మతో కలిసి గురువారం ప్రారంభించారు. నగర అభివృద్ధిలో భాగంగా పార్క్‌లను అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్క్ సూపర్‌వైజర్ విక్టర్‌బాబు, నాయకులు గణేష్, అలంపూరు విజయ్, రామిరెడ్డి, సిహెచ్ రవి, హైమావతి, కాలనీవాసులు పాల్గొన్నారు.

■ సెయింట్ జాన్స్ స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): సత్యనారాయణపురంలోని సెయింట్ జాన్స్ స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు క్రీస్తు జన్మ వృత్తాంతం తెలియజేసేలా పలు వేషధారణలతో చేసిన నాటిక ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది.